ఓటుహక్కుపై అవగాహన అవసరం


స్టేషన్‌ఘన్‌పూర్: మాట్లాడుతున్న తహసీల్దార్ వెంకటేశ్వర్లు


కొడకండ్ల: సీనియర్ ఓటర్లను సన్మానిస్తున్న తహసీల్దార్ తదితరులు

స్టేషన్‌ఘన్‌పూర్: ఓటుహక్కు ప్రాముఖ్యతపై యువత అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ డి.వెంకటేశ్వర్లు అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా కలెక్టర్, ఆర్డీఓ ఆదేశాల మేరకు స్థానిక రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో మండలంలోని వయో వృద్ధులచే యువ ఓటర్లకు ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటుహక్కు ప్రాముఖ్యత, ఓటింగు విధానంపై మంగళవారం అవగాహన కల్పించారు. స్థానిక విద్యాజ్యోతి డిగ్రీ, పీజీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన తహసీల్దార్ మాట్లాడారు. యువత ఓటుహక్కు విలువను తెలుసుకోవాలని, సీనియర్ సిటిజన్లు ఓటుహక్కు ప్రాముఖ్యతపై చెప్పిన విషయాలపై చైతన్యం కావాలన్నారు. అనంతరం సీనియర్ సిటిజన్లను రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. డీటీ విజయ్‌కుమార్, ఆర్‌ఐలు అర్జున్, రవీందర్, విద్యాజ్యోతి కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ థామస్, సూపర్‌వైజర్ సంధ్యారాణి, లయన్స్‌క్లబ్ బాధ్యులు యువాన్‌జాన్, నిర్మలాదేవి, మంజులరెడ్డి, జోన్‌చైర్మన్ ఆమంచ మధుసూదన్, బూత్‌లెవర్ ఆఫీసర్లు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

సీనియర్ ఓటర్లకు సన్మానం

కొడకండ్ల: అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద సీనియర్, కొత్త ఓటర్లను తహసీల్దార్ అంజయ్య, డిప్యూటీ తహసీల్దార్ కోల చంద్రమోహన్ సన్మానించారు. సన్మానం అనంతరం కొత్తగా ఓటు హక్కు పొందిన యువకులకు ఓటు హక్కు ప్రాముఖ్యత అంశాలపై అవగాహన కల్పించారు. సీనియర్ అసిస్టెంట్ యాదగిరి, ఆర్‌ఐ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ దామోదర్, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

హరీశ్‌రావును విమర్శించే స్థాయి మైనంపల్లికి లేదు


తరిగొప్పుల: మైనంపల్లి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


బచ్చన్నపేటలో..

తరిగొప్పుల/బచ్చన్నపేట/నర్మెట: ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావును విమర్శించే స్థాయి మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుకు లేదని బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. హరీశ్‌రావుపై మైనంపల్లి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం తరిగొప్పుల, బచ్చన్నపేట, నర్మెట మండల కేంద్రాల్లో ఆయన దిష్టిబొమ్మ ను దహనం చేశారు. ఆయా కార్యక్రమాల్లో మండలాల అధ్యక్షులు పింగిళి జగన్‌మోహన్‌రెడ్డి, చింతకింది సురేష్, ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జొన్నగోని కిష్టయ్య, జొన్నగోని సుదర్శన్‌గౌడ్, మల్యాల సుధీర్, అంకం రాజారాం, అర్జుల సుధాకర్‌రెడ్డి, చెన్నూరి సంజీవ, వంగ రామరాజు, బచ్చన్నపేట మండల సర్పంచ్‌ల, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి, దూడల కనుకయ్య, సర్పంచ్‌లు వేముల వెంకట్‌గౌడ్, మధుప్రసాద్, జెడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు గౌస్, నాయకులు పాల్గొన్నారు.

గ్రీన్ బోర్డుల అందజేత


మాట్లాడుతున్న వరూధిని

జనగామ రూరల్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రోటరీ, వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో 10 గ్రీన్ బోర్డులను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా కళాశాలలో ప్రిన్సిపాల్ మహ్మద్ అఫ్జల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా వాసవీ క్లబ్ అధ్యక్షురాలు వరూధిని మాట్లాడారు. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. వైద్యనాథ్, గట్టు వెంకటేశ్వర్లు, శ్రీధర్, సురేందర్, మురళీధర్, అధ్యాపకులు శేఖర్, రంగన్న, వస్కూల శ్రీనివాస్, రవిప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు మండల సమాఖ్య మహాసభ

రఘునాథపల్లి: మండల కేంద్రంలో ఈ నెల 23న నవభారతి మండల సమాఖ్య 14వ వార్షిక మహాసభ నిర్వహించనున్నట్లు ఏపీఎం సారయ్య మంగళవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. మండల కేంద్రంలోని ఏఎస్‌ఆర్ గార్డెన్‌లో మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎం లక్ష్మి అధ్యక్షతన ఉదయం 11 గంటలకు జరిగే మహాసభకు అన్ని గ్రామాల గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులు హాజరు కాగలరని ఆయన కోరారు.

ముందస్తుగా గుర్తిస్తే టీబీని నివారించొచ్చు


మొబైల్ వ్యాన్‌తో ప్రోగ్రాం ఆఫీసర్, తదితరులు

బచ్చన్నపేట: ప్రజలు టీబీని ప్రాథమిక దశలో గుర్తించి మందులు వాడితే నివారించొచ్చని టీబీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సీహెచ్‌సీ ప్రభుత్వ ఆస్పత్రిలో టీబీ నిర్ధారణ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా మొబైల్ వ్యాన్ ద్వారా పలువురికి ఎక్స్‌రే తదితర వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గుతో బాధపడేవారు తెమడ పరీక్షలు చేసుకోవాలన్నారు. ప్రతీ ఆస్పత్రిలో ఉచితంగా టీబీ మందులను అందించడం జరుగుతుందన్నారు. జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ మధుశ్రీ, ఎస్‌టీఎస్‌లు బద్దిపడిగె చెంద్రారెడ్డి, సుమన్, విశ్వనాథ్, అంజికుమార్, ఎల్‌టీ శశిధర్, సిబ్బంది రాజు, శ్రీకాంత్, ఆసుపత్రి సిబ్బంది బొడ్డు శ్రీనివాస్, శ్వేత, పలు గ్రామాల ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

బీరువా బహూకరణ



జఫర్‌గఢ్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 1990–91 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు బీరువాను మంగళవారం బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం శ్రవణ్‌కుమార్, పూర్వ విద్యార్థులు రేవూరి రమేష్, పి.కృష్ణ, జ్యోతి రవి, రాచమల్ల నరేందర్, సిహెచ్ అశోక్, చెన్నయ్య, ఈగ గణేష్ ఉపాధ్యాయులు ఉన్నారు.

బీఆర్‌ఎస్‌కు గుణపాఠం తప్పదు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహేష్


మాట్లాడుతున్న కర్ణాటక ఎమ్మెల్యే సిద్ధు సవాడి

కొడకండ్ల: తెలంగాణలో సీఎం కేసీఆర్ కుటుంబ, అవినీతి పాలనకు ప్రజలు చరమగీతం పాడేందుకోసం సిద్ధంగా ఉన్నారని, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు గుణపాఠం తప్పదని పాలకుర్తి నియోజకవర్గ బీజేపీ పరిశీలకుడు, కర్ణాటక రాష్ట్ర హుబ్లీ సెంట్రల్ ఎమ్మెల్యే మహేష్ తెంగినకై అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం ఉపేందర్ అధ్యక్షతన జరిగిన ఎమ్మెల్యే ప్రవాస యోజన మండల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్య, లేగ రామ్మోహన్‌రెడ్డి, ఉమ్మడి వరంగల్ శిక్షణ తరగతుల ఇన్‌చార్జీ దామోదర్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.

దేశ ప్రజలు మోదీని కోరుకుంటున్నారు

బచ్చన్నపేట: దేశ ప్రజలు, అన్ని పార్టీల నాయకులు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని కర్ణాటక ఎమ్మెల్యే సిద్ధు సవాడి అన్నారు. మండలంలోని కొడవటూర్ శ్రీ సిద్దేశ్వరాలయంలో పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో పద్మశాలి భవనంలో ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా పార్టీ మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను ఏ ఒక్క దానిని నెరవేర్చలేక పోయారని అన్నారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్ దాగి ఉందని పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలను గురించి కార్యకర్తలు ప్రజలకు వివరించాలని అన్నారు. జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప, అసెంబ్లీ కన్వీనర్ బళ్ల శ్రీనివాస్, పార్లమెంట్ కన్వీనర్ కొంతం శ్రీనివాస్, జిల్లా నాయకులు కేవీఎల్‌ఎన్ రెడ్డి, చౌడ రమేష్, శివరాజ్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి జూకంటి గణేష్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బేజాడి సిద్దులు, నాయకులు పాల్గొన్నారు.

‘ఉద్యమకారులను కాదని వలసవాదులకు టికెట్లు’


మాట్లాడుతున్న చింత స్వామి

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ ఉద్యమ కారులను కాదని ఆంధ్ర వలసవాదులు, తెలంగాణ ద్రోహులకు సీఎం కేసీఆర్ బీఆర్‌ఎస్ పార్టీ నుంచి అసెంబ్లీ టికెట్లు అందించారని తెలంగాణ రాష్ట్ర ప్రగతి సమితి రాష్ట్ర అధ్యక్షుడు చింత స్వామి విమర్శించారు. డివిజన్ కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ కోసం ఉద్యమం చేయని చరిత్రహీనులకు అధికారం రావద్దని, మరోసారి ఆలోచించి ఉద్యమకారులకు అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

17న తాటికొండలో విలీనదినోత్సవ వేడుకలు

సెప్టెంబర్ 17న మండలంలోని తాటికొండలో సర్దార్ సర్వాయి పాపన్న ఖిలాకోటలో రాష్ట్ర విలీన దినోత్సవ వేడుకలను తెలంగాణ రాష్ట్ర ప్రగతి సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కార్యక్రమం ఉంటుందని, తెలంగాణ ఉద్యమ కారులు, స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. మాజీ జెడ్పీటీసీ యాదగిరి, మాజీ ఎంపీటీసీ ఫాతికుమార్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం


ఆర్థికసాయం అందజేస్తున్న సర్పంచ్ మల్లారెడ్డి

బచ్చన్నపేట: మండల కేంద్రంలోని ఇందిరానగర్‌లో ఇటీవల మృతి చెందిన రేబర్తి పోశయ్య కుటుంబ సభ్యులకు సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. మంగళవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వార్డు సభ్యులు జంధ్యాల ఉపేందర్, కరుణాకర్‌రెడ్డి, విజయ్, నాయకులు ఉన్నారు.

కడియం శ్రీహరి నాయకత్వాన్ని బలపర్చాలి


లింగాలఘణపురం: మాట్లాడుతున్న జెడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి

లింగాలఘణపురం: సీఎం కేసీఆర్ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని నియమించడం జరిగిందని, మండలంలోని నాయకులంతా విబేధాలు వీడి కడియం శ్రీహరి నాయకత్వాన్ని బలపర్చాలని జెడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి కోరారు. కడియం శ్రీహరికి సీఎం కేసీఆర్ బీఆర్‌ఎస్ టికెట్ ప్రకటించిన నేపథ్యంలో ఈ నెల 23న నియోజకవర్గానికి వస్తున్న ఆయనకు భారీ స్వాగతం ఏర్పాటు చేసేందుకు మంగళవారం మండలంలోని భ్రమరాంబ ఫంక్షన్ హాల్‌లో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడారు. పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాసు, జిల్లా నాయకులు చిట్ల ఉపేందర్‌రెడ్డి, నాయకులు వంగ నాగరాజు, భాస్కర్‌రెడ్డి, గణపతి, నాగేందర్ పాల్గొన్నారు.

5 వేల మందితో శ్రీహరికి స్వాగతం

రఘునాథపల్లి: స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖరారై బుధవారం హైదరాబాద్ నుంచి రఘునాథపల్లికి వస్తున్న కడియం శ్రీహరికి 5 వేల మంది పార్టీ శ్రేణులతో ఘన స్వాగతం పలకనున్నట్లు జిల్లా రైతుబంధు సమితి సభ్యుడు, మాజీ జెడ్పీటీసీ మారుజోడు రాంబాబు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో పార్టీ నాయకులతో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ వైస్ ఎంపీపీ మల్కపురం లక్ష్మయ్య, లోనె శ్రవణ్, బాషుమియా, బిర్రు మధు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనస్వాగతం పలకాలి

చిల్పూరు: ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి ఎమ్మెల్యే టికెట్ వచ్చిన నేపథ్యంలో నేడు (బుధవారం) స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి వస్తుండటంతో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనస్వాగతం పలకాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం శ్రీహరికి స్వాగతం పలికేందుకు జనసమీకరణకు పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఆయన వెంట సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు లింగారెడి, మారేపల్లి శ్యాంకుమార్‌రెడ్డి, సర్పంచ్ కొంగరి రవి, ఉప సర్పంచ్ వంశి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ‘తీజ్’


తీజ్ పండుగలో గిరిజనులు

దేవరుప్పుల: మండలంలోని ధర్మాపురం రెవెన్యూ పరిధి లకావత్‌తండాలో గిరిజనులు సుభిక్షంగా ఉండేందుకు సమృద్ధిగా వర్షాలు, యువతులకు మంచి వరుడు కోసం కొలిచే ప్రత్యేకత కలిగిన తీజ్ పండుగ మంగళవారం ఘనంగా నిర్వహించారు. గత 9 రోజులుగా గిరిజన సాంప్రదాయ పద్ధతిలో ఆట పాటతో మేరమా యాడి సేవలాల్ మహరాజ్ ను పూజిస్తూ తమ భక్తి ప్రపత్తులు ప్రకటించుకున్నారు.

బీఆర్‌ఎస్‌లో కురుమలకు చోటేది?


మాట్లాడుతున్న కంచె రాములు

జనగామ: బీఆర్‌ఎస్ మొదటి ఎమ్మెల్యే జాబితాలో రాష్ట్రంలో కురుమలకు ప్రాతినిథ్యం లేకపోవడం కేసీఆర్ నిరంకుశ పాలనకు నిదర్శనమని జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు కంచె రాములు అన్నారు. మంగళవారం పట్టణ కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జాయ మల్లేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కులాల వారిగా పరిశీలన చేస్తే, కురుమ కులస్తుల జనాభా అత్యధికంగా ఉంటుందన్నారు. తమ సామాజిక వర్గానికి ఒక్క సీటు కేటాయించక పోవడం సిగ్గుచేటన్నారు. దీంతో బీఆర్‌ఎస్‌కు మూకుమ్మడి రాజీనామా చేసేందుకు కురుమలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా కురుమ సంఘం ఉపాధ్యక్షుడు, లీగల్ సెల్ నాయకుడు ఆలేటి సిద్ది రాములు, మోటె శ్రీనివాస్, నోముల సోమయ్య, బొరెల్లి సిద్దులు, పిక్క బీరప్ప, దేవర సత్తయ్య, మోటే మల్లేశం పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు పాటుపడాలి


మాట్లాడుతున్న అంబేడ్కర్

బచ్చన్నపేట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణకు పాటుపడాలని, లేని పక్షంలో ఆలాంటి పార్టీలకు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని ఎమ్మెస్పీ, ఎమ్మార్పీఎస్ సంఘాల ఇన్‌చార్జ్ కొంపెల్లి అంబేడ్కర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో అల్వాల నర్సింగారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఎన్నికల్లో దళితుల సమస్యలను పరిష్కరిస్తామని ఉచిత హామీలను ఇచ్చి వాటిని అమలు చేయడం లేదన్నారు. పైసా రాజశేఖర్, అల్వాల రాజు, అనిల్‌మాదిగ, నల్ల అంజయ్య, గందమల్ల ఇస్తారి, బావండ్లపల్లి బాలరాజు, రమేష్, నర్సయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

దుర్గమ్మ గుడికి స్థలం కేటాయించాలని వినతి

నర్మెట: మండలంలోని వెల్దండలో దుర్గామాత ఆలయ నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించాలని దేవాలయ ఈఓ వేణుకు వినతి పత్రాన్ని అందించినట్లు సర్పంచ్ నర్ర వెంకట రమణారెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గ్రామంలో వేణుగోపాలస్వామి దేవాలయానికి సంబంధించిన భూమిలో దుర్గామాత ఆలయ నిర్మాణానికి భూమి కావాలని కోరినట్లు తెలిపారు. వైస్ ఎంపీపీ మంకెనరెడ్డి, దుర్గమ్మ కమిటీ చైర్మన్ వంగ భూపాల్‌రెడ్డి, ఆలయ చైర్మన్, వంగ రవి, వెంకటరత్నం, భాస్కర్, శ్రీనివాస్, రవీందర్, సత్యనారాయణ, భాస్కర్ పాల్గొన్నారు.

అగ్రవర్ణాల ఆధిపత్యానికి నిదర్శనం

దేవరుప్పుల: త్వరలో జరిగే శాసనసభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పక్షాన కేటాయించిన టికెట్ల తీరు అగ్రవర్ణాల ఆధిపత్యానికి నిదర్శనమని మోకుదెబ్బ మండల గౌరవ అధ్యక్షుడు పెద్ది శ్రీను విమర్శించారు. నిత్యం బీసీ సామాజిక ఉద్యమకారుల జయంతి, వర్ధంతులకు మొక్కులు చెల్లించుకునే పాలకవర్గాలు ఆచరణాత్మకంగా వ్యవహరించకపోవడం శోచనీయమన్నారు. రాజకీయాలకతీతంగా బీసీల్లో బలమైన రాజకీయశక్తిగా ప్రాతినిధ్యం వహించే గౌడలు తగిన టికెట్లు పొంది రాజ్యాధికారం కోసం పాటుపడాలని కోరారు.

బీసీలకు తీరని అన్యాయం

దేవరుప్పుల: చట్టసభల్లో జనాభా దామాషా ప్రకారం ప్రాతినిధ్యం వహించేలా బీసీలకు సరైన టికెట్లు కేటాయించకుండా బీఆర్‌ఎస్ తీరని అన్యాయం చేసిందని వైఎస్సార్‌టీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీహరి విమర్శించారు. రాష్ట్రంలో 56 శాతం ఉన్న బీసీలకు కేవలం 23 శాతం సీట్లు కేటాయించి అతి తక్కువ జనాభా ఉన్న అగ్రవర్ణాలకు 56 టికెట్లు కేటాయించడం దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు.

‘బీఆర్‌ఎస్ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయం’

జఫర్‌గఢ్: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని బీఆర్‌ఎస్ నాయకులు చింతల రాజు పేర్కొన్నారు. మండల కేంద్రంలో మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని తెలిపారు. పార్టీ అభ్యర్థుల గెలుపు విషయంలో శ్రేణులు సైనికుల్లా పని చేయాలని ఆయన కోరారు.

గిరిజన మహిళను హింసించిన వారిని శిక్షించాలి

కొడకండ్ల: స్వాతంత్ర్య దినోత్సవం రోజు గిరిజన మహిళ లక్ష్మిని హైదరాబాద్ ఎల్‌బీ నగర్ పోలీస్‌స్టేషన్‌లో దారుణంగా కొట్టి, చిత్ర హింసలకు గురి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని జైభారత్ ఎస్టీ, ఎస్సీ పోరాట వేదికల రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనునాయక్, మధు అన్నారు. గిరిజన మహిళపై పోలీసుల తీరు, అలసత్వం వహించిన ఉన్నతాధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలన్నారు. శ్రీనివాస్, వీర్యానాయక్, రాంజీ, శ్రీధర్, సాయికుమార్, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

మండల కోఆర్డినేటర్‌గా సుధాకర్



నర్మెట: బీఆర్‌ఎస్ పార్టీ మండల కోఆర్డినేటర్‌గా నేరటి సుధాకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఆడెపు కమలాకర్ అన్నారు. ఈ మేరకు నియామక పత్రాన్ని అందించిన అనంతరం మాట్లాడారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ గుజ్జ సంపత్‌రెడ్డి ఆదేశానుసారం ఎన్నుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ ఎండి, గౌస్, మండల అధ్యక్షుడు చింతకింది సురేష్, సర్పంచ్‌లు శంకర్ నాయక్, కిరణ్‌కుమార్, జయరాం నాయక్, మురళి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

చిల్పూరు: యాదవుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన ఆ సంఘం అధ్యక్షుడు ఉప్పరి గణేష్ అన్నారు. మండలంలోని కొండాపూర్‌లో మంగళవారం సంఘం నూతన కమిటీని మాజీ అధ్యక్షుడు లోడెం రవీందర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గణేష్, ఉపాధ్యక్షుడిగా కొండ రాజయ్య, డైరెక్టర్లుగా గాలి సమ్మయ్య, రాజు, బట్టి రాజు, భూస రాజు, కిషన్, గాలి రాజు, రాజయ్య, కనుకయ్య, గాలి ప్రవీణ్, బొట్టి రాజు ఎన్నికయ్యారు.

తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలి



బచ్చన్నపేట: మిషన్ భగీరథ నీరు సరఫరా చేసి గ్రామాల్లో తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలని పలు గ్రామాల సర్పంచ్‌లు కోరారు. మంగళవారం మండలంలోని ఆలింపూర్, వంగ సుదర్శన్‌రెడ్డి నగర్, బచ్చన్నపేట గ్రామాల సర్పంచ్‌లు మిషన్ భగీరథ, జాతీయ రహదారి నిర్మాణ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా భగీరథ పైపులు పగిలి తాగు నీరు రావడం లేదన్నారు. దీంతో గ్రామాల్లో ఇబ్బందులు పడుతున్నారని, ఎక్కడ పైపు పగిలితే అక్కడ వెంటనే మరమ్మతు పనులను చేపట్టాలని కోరారు. నేషనల్ హైవే డీఈ కిరణ్‌కుమార్, అథార్టీ ఇంజనీర్, రమేష్, ప్రోగ్రాం మేనేజర్, భవానిసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ వేణుగోపాల్, పంచాయతీ కార్యదర్శి అనిల్ రాజ్, సిబ్బంది చక్రధర్, అశోక్, మల్లేశం పాల్గొన్నారు.

క్లుప్తంగా

అదనపు ఆదాయానికి పాడిపరిశ్రమ దోహదం



తరిగొప్పుల: రైతులు వ్యవసాయంతో పాటు అదనపు ఆదాయం పొందడానికి పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోవాలని లోడీ సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బాలశౌరి అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో మానోస్ యూనిదాస్ సహకారంతో సంస్థ డైరెక్టర్ ఇన్నారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని మాన్‌సింగ్‌తండాలో గడ్డి విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించారు. మండల ఫీల్డ్ కోఆర్డినేటర్ కోసం సత్యనారాయణ. సర్పంచ్ లకావత్ నంద్యానాయక్, సిబ్బంది కనకం రవీంద్, భూక్యా బిచ్చ, ముడావత్ తిరుమల, పిల్లి రమేష్ పాల్గొన్నారు.

వర్ధన్ ఆశ్రమానికి రూ.3 లక్షల విరాళం



జనగామ రూరల్: పట్టణంలోని వర్ధన్ ఆశ్రమానికి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణానికి చెందిన ఉట్ల సంధ్య, శ్రీనికేతన్ రెడ్డి రూ. 3లక్షల విరాళం అందజేశారు. అలాగే ఆశ్రమానికి రూ. 30 వేల విలువైన నిత్యావసర సరుకులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి ప్రధాన కార్యదర్శి దొంతుల శేఖర్, సభ్యులు యాదగిరిరెడ్డి, ఫకీర్, వెంకటరమణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపురం మృతి పార్టీకి తీరనిలోటు



దేవరుప్పుల: మాజీ ఎంపీటీసీ, సీనియర్ నాయకుడు పులిగిళ్ల పెద్దాపురం మృతి పార్టీకి తీరని లోటని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కొత్తవాడలో పెద్దాపురం మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కామారెడ్డిగూడెంలో గుండె రాణి ఏర్పాటు చేసిన హెర్బల్ న్యూట్రీషియన్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దయాకర్, రవి, పల్ల సుందర్‌రామిరెడ్డి, బస్వ మల్లేషమ్, మాజీ ఎంపీపీ సోమన్న, సర్పంచ్ రమాదేవి, అంజమ్మ, రైతు బంధు మండల కోఆర్డినేటర్ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నివాళి



రఘునాథపల్లి: పేదల పక్షాన హక్కుల కోసం, కార్మిక వర్గానికి అండగా, దొరలకు వ్యతిరేకంగా పోరాడిన కొలిపాక చంద్రయ్య మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. మండలంలోని అశ్వరావుపల్లిలో అనారోగ్యంతో మృతిచెందిన కామ్రేడ్ చంద్రయ్య మృతదేహాన్ని మంగళవారం పార్టీ నాయకులతో కలిసి సందర్శించి ఎర్రజెండా కప్పి పూలమాలతో నివాళులర్పించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి రాజు, జిల్లా కమిటీ సభ్యులు పాదల నాగరాజు, మండల కార్యదర్శి మహేందర్, కడారి ఐలయ్య పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి



పాలకుర్తి: మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు అన్నారు. మంగళవారం పాలకుర్తి మండలంలోని చెన్నూరు, వావిలాల, ఈరవెన్నుల్లో ట్రస్టు ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగిరెడ్డి, జడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు, మార్కెట్ చైర్మన్ ముస్కు రాంబాబు, బాలునాయక్, పురుషోత్తం పాల్గొన్నారు.